ఈనాడు
epaper.eenadu.net

## సిగ్నిటీకి రూ.25 కోట్ల లాభం

ఈనాడు, హైదరాబాద్: ఐటీ సేవల సంస్థ సిగ్నిటీ టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.25 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ.35.72 కోట్లతో పోలిస్తే ఇది 29 శాతం తక్కువ. అమెరికా ఆదాయపు పన్ను శాఖ ఆర్డరు మేరకు ఒకేసారి రూ.8.95 కోట్లను పన్ను చెల్లించేందుకు కేటాయించడంతో ఈ సారి నికర లాభం తగ్గిందని సంస్థ పేర్కొంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం రూ.224.12 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపింది.

Date : 06/11/2020 EditionName : GREATER HYDERABAD PageNo :

## 29 శాతం తగ్గిన సిగ్నిటి లాభం




హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: క్వాలిటీ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ సర్వీసెస్ కంపెనీ సిగ్నిటి టెక్నాలజీస్ సెప్టెంబర్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో నికరలాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 29.4 శాతం తగ్గి రూ.25.2 కోట్లకు వచ్చి చేరింది. యూఎస్ అనుబంధ కంపెనీ సిగ్నిటి టెక్నాలజీస్‌కు సంబంధించి గతేడాది తాలూకు రూ.8.95 కోట్ల పన్ను సర్దుబాటు తర్వాత ఈ స్థాయి నికరలాభం నమోదైందని కంపెనీ తెలిపింది. అంతక్రితం ఏడాది కంపెనీ రూ.35.7 కోట్ల నికరలాభం పొందింది. టర్నోవర్ రూ.214 కోట్ల నుంచి రూ.221 కోట్లకు వచ్చి చేరింది. ఎబిటా రూ.36.9 కోట్ల నుంచి రూ.44.2 కోట్లకు ఎగసింది. బీఎస్ఈలో గురువారం కంపెనీ షేరు ధర క్రితం ముగింపుతో పోలిస్తే 0.56 శాతం తగ్గి రూ.451.10 వద్ద స్థిరపడింది.

సాక్షి SAKSHI TELUGU DAILY Fri, 06 November 2020
https://epaper.sakshi.com/c/5616626

## సిగ్నిటీ టెక్ లాభం రూ.25 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో సిగ్నిటీ టెక్నాలజీస్ ఏకీకృత ప్రాతిపదికన రూ.25.22 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాది క్రితంతో పోలిస్తే లాభం 29 శాతం తగ్గింది. కాగా, ఆదాయం రూ.219.94 కోట్ల నుంచి రూ.224.12 కోట్లకు పెరిగింది.

ఆంధ్రజ్యోతి Fri, 06 November 2020
https://epaper.andhraj

THE HANS INDIA

# Cigniti Tech Q2 net falls 29% to ₹25 crore

HYDERABAD

IT firm Cigniti Technologies on Thursday posted a 29 per cent decline in its consolidated net profit at Rs 25 crore for the second quarter ended September 2020, mainly on account of a one-time provisioning against an income tax order.

The company had logged a net profit of Rs 35.72 crore in the same quarter a year ago. Commenting on results, Cigniti Technologies Chief Financial Officer Krishnan Venkatchary told PTI that the company's year-on-year profit has come down on account of one-time write-off of around Rs 8.95 crore which was necessitated for an income tax order received around transfer pricing for 4 years between 2015-2018 in the US.

"We have concluded the IT assessment scrutiny in the US. It will not affect us in coming quarters," Venkatchary said.